# జాతీయ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైన డీఎస్‌జీ విద్యార్థిని



పతకాలతో విద్యార్థి

నాచారం, అక్టోబర్ 17 (ఆంధ్రప్రభ): నాచారం రాఘవేంద్రనగర్ కాలనీలోని శాంతి గార్డెన్ సమీపంలో ఉన్న దక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూలుకు చెందిన ఏడో తరగతి విద్యార్థిని బంగారు కైరా జాతీయ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైంది. ఈనెల 28న అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఈటానగర్‌లో జరిగే జాతీయ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఆమె అర్హత సాధించింది. 69వ ఎస్‌జిఎఫ్ రాష్ట్ర ఛాంపియన్‌షిప్ అండర్ 17 42 కేజీల విభాగంలో కైరా పాల్గొని బంగారు పతకం సాధించింది. దీంతో ఆమె తెలంగాణ తరపున జాతీయ పోటీల్లో పాల్గొనే అవకాశాన్ని కైవసం చేసుకుంది. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బంగారు కైరాను అభినందించారు. ఆమె జాతీయ పోటీలకు ఎంపిక కావడం తమ పాఠశాల మొత్తానికి గర్వకారణమన్నారు. అలాగే పాఠశాల ఛైర్మన్ నవనీతరావు పంపించిన సందేశంలో బంగారు కైరాను ప్రశంసించారు. ఆమె తమ పాఠశాల విద్యార్థిని కావడం తమకు గర్వకారణమన్నారు.

# నేటి బీసీ బంద్‌ను విజయవంతం చేయాలి


బండారి లక్ష్మారెడ్డి

నాచారం, అక్టోబర్ 17 (ఆంధ్రప్రభ): 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఈనెల 18న తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ శ్రేణులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కలిపించడం న్యాయబద్ధమైనదేనన్నారు. బీసీలు తలపెట్టిన బంద్‌కు బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించిన విషయాన్ని ఈసందర్భంగా బీఎల్ఆర్ గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కలిపించడం కోసం రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర శాసనసభలో బిల్లును ప్రవేశపెడితే తమ పార్టీ సంపూర్ణమద్దతును తెలియజేసిందని ఆయన తెలిపారు. శనివారం నిర్వహించే బంద్‌లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు ఖచ్చితంగా పాల్గొని బీసీ వర్గాలకు సంఘీభావం ప్రకటించాలని బీఎల్ఆర్ విజ్ఞప్తి చేశారు. బీసీలు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకూ తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు.

# నేడు బోడుప్పల్‌లో విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

బోడుప్పల్, అక్టోబర్ 17(ఆంధ్రప్రభ):- బోడుప్పల్ ఇందిరానగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కెవి వివేకానందనగర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం పదిగంటల నుంచి 1 గంటవరకు మణికంఠనగర్, వివేకానంద నగర్, శ్రీలక్ష్మినగర్, లెక్చరర్స్ కాలనీ, ఎన్ఐఎన్ కాలనీ, ఐఐసిటి కాలనీ, భీంరెడ్డి నగర్ కాలనీ, అశోక్‌నగర్, గ్రీన్ సిటికాలనీ, అనఘాపురి కాలనీలలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని ఏఈ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు తమతో సహకరించాలని ఏఈ కోరారు.



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో నివసించే కర్రోల్ల కల్యాణ్, ప్రత్యూష దంపతుల నివాసంలో శుక్రవారం శ్రీరేణుకఎల్లమ్మ కల్యాణం ఘనంగా జరిగింది. ఈ ఉత్సవానికి మాజీ ఎంపిటిసి సభ్యురాలు నత్తి జంగమ్మ మైసయ్య, స్థానిక మాజీ కార్పొరేటర్ దానగల్ల అనితయాదగిరి దంపతులతో పాటు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నత్తి దర్శన్ దంపతులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కె.మల్లేశ్, కె.మల్లమ్మ, అమృత్ లతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

(ఆంధ్రప్రభ, బోడుప్పల్)

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీ.ఆర్ గవాయిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- తక్షణమే ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను శిక్షించాలి
- ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ


వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మార్పీస్ నేతలు

మేడిపల్లి,అక్టోబర్17 (ఆంధ్రప్రభ) : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ మేడిపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం ఎమ్మార్పీఎస్ మేడిపల్లి మండల అధ్యక్షులు బండారి సాయి మాదిగ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ధర్నాలో ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ దళితులు ఉన్నత స్థానంలో కూర్చోవడం కొంతమంది అగ్రకులాలకు గిట్టడం లేదను అందుకనే ఈ దాడికి జరిగిందన్నారు.ఇది చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడి కాదని యావత్తు న్యాయ వ్యవస్థ దళిత సమాజంపై జరిగిన దాడిగా భావించాలని అన్నింటికన్నా భారత రాజ్యాంగ మీద జరిగిన దాడిగా పరిగనించాలని తెలిపారు .ఇలాంటి ఘటనలు మరలా పునరావతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.అనంతరం డిప్యూటీ తహసీల్దార్ సైదా రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేషన్ నాయకులు మైసగాళ్ళ శివ మాదిగ, చిన్నింగళ్ళ శ్రీకాంత్ మాదిగ, ఎర్రమైసిగారి రాజు మాదిగ,సురేష్ ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్, వాటర్ వర్క్స్ సిబ్బందికి

# దీపావళి కానుకల పంపిణీ


కానుకలు మిఠాయిలు పంపిణీ చేస్తున్న గద్దె విజయనేత

ఎల్బీనగర్, అక్టోబర్ 17 (ఆంధ్రప్రభ) : బియన్.రెడ్డి డివిజన్‌లోని సచివాలయ నగర్ కాలనీ 8 వి రోడ్‌లో శుక్రవారం బి.యన్.రెడ్డి.నగర్ టిడిపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ సామాజికవేత్త గద్దె విజయనేత ఆధ్వర్యంలో దీపావళి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ , వాటర్ వర్క్స్ సిబ్బందికి 80, మందికి చిరు కానుకలు స్వీట్ బాక్స్ టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. గత 18 సంవత్సరాలుగా ఎన్నో సామాజిక కార్యక్రమలు నిర్వహిస్తూన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం బోర్డు మెంబర్ శిల్వేరు కాశీనాథం సచివాలయ నగర్ అధ్యక్షులు సాంబశివరావు మాజీ అధ్యక్షులు కుర్మా రావుహనుమంతరావు, బాల్ రెడ్డి కృష్ణ శ్రీధర్ నాగేశ్వరరావు, సచివాల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్స్, ప్రముఖ సామాజికవేత్త శ్రీదేవి, తెలుగుదేశం నాయకులు గోవర్ధన్ వెంకటేశ్వరరావు, అజిత్ నాయుడు, భాగ్యలక్ష్మి వెంకట్, రాజు అశోక్, మల్లేష్, కిరణ్, మురళి, కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఖాతాదారులకు సంక్షేమ పథకాలపై అవగాహన


కార్యక్రమంలో మాట్లాడుతున్న బ్యాంక్ డైరెక్టర్, మేనేజర్

నాగోల్, అక్టోబర్ 17 (ఆంధ్రప్రభ) : ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ నాగోల్ బ్రాంచ్ సీసీ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అభివృద్ధి పై సమీక్ష సమావేశం, ఖాతాదారులకు సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ముఖ్యంగా ఐక్య సమితి ప్రకటించిన 2025 సంవత్సరానికి గాను అంతర్జాతీయ సహకార సంవత్సరంగా కొనసాగుతున్న లేపతంలో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమం నిర్వహించాలని పేద మధ్యతరగతి వర్గాల వారికి తగువిధంగా బ్యాంకు ద్వారా సహాయ సహకారాలు అందించాలని చర్చించి తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్లు జొన్నలగడ్డ ప్రసాద్ ఏమని ఆవని పాల్గొని మాట్లాడారు. అంతర్జాతీయ సహకార కార్యకలాపాలు అభివృద్ధి మనం ఎదుర్కొంటున్న సవాళ్లు రిజర్వ్ బ్యాంక్ నిబంధనలు తదితర విషయాలపై బ్యాంక్ ఖాతాదారులకు అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో జోనల్ మేనేజర్ పెద్ద ప్రసాద్ ఆర్. చంద్రశేఖర్ బ్రాంచ్ మేనేజర్ నాగోల్ బ్రాంచ్ కమిటీ సభ్యులు నారాయణ రెడ్డి గోవిందరావు, బొడ్డుపల్లి కృష్ణ ధీరజ్ సింగ్ ఎంపీ నాగలక్ష్మి పివి రామశేషు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలకు సీఎం సహాయనిధి వరం


ఎల్ఓసీ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, అక్టోబర్ 17 (ఆంధ్రప్రభ) : నిరుపేదలు మెరుగైన వైద్యం పొందేందుకు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎల్బీనగర్ శాసనసభ్యులు సుధీర్‌రెడ్డి తెలిపారు.మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఎరుకల నాంచారమ్మ బస్తీలో నివాసం ఉండే సమ్మయ్య కడుపునొప్పికి సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్నారు. ఆర్థికస్థితులు బాగలేక కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దవిరెడ్డి సుదీర్ రెడ్డిని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్‌కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయించి, మంజూరైన 1,55,000(ఒక లక్ష యాభై అయిదు వేల రూపాయలు) ఎల్ఓసీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్య పరిరక్షణకు సీయం సహాయనిధి దోహదపడుతుందని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీఎం సహాయనిది అండగా ఉంటుందని అన్నారు.ఇ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 29-10-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942514678 | దోమల శ్రీనివాస్ |
| 2 | జూబ్లీహిల్స్ | 103942514984 | మల్లోజి డి చారి |
| 3 | జూబ్లీహిల్స్ | 103942515672 | కారుమూరి వీరబాబు |
| 4 | జూబ్లీహిల్స్ | 103942515762 | అమిత్ కుమార్ |
| 5 | జూబ్లీహిల్స్ | 103942515763 | అమిత్ కుమార్ |
| 6 | జూబ్లీహిల్స్ | 103942515991 | బట్టు జ్యోష్న |
| 7 | జూబ్లీహిల్స్ | 103942518105 | అగ్ని మండల వి.లక్ష్మి |
| 8 | జూబ్లీహిల్స్ | 103942518109 | ఆది అనుపమ |
| 9 | జూబ్లీహిల్స్ | 103942518216 | ప్రవీణ్ కె షిండే |
| 10 | జూబ్లీహిల్స్ | 103942518233 | పి మాధవి |
| 11 | జూబ్లీహిల్స్ | 103942518314 | విష్ణువర్ధన్ ఎస్ ఎ |
| 12 | జూబ్లీహిల్స్ | 103942518339 | సనుగోముల కె కుమారి |
| 13 | జూబ్లీహిల్స్ | 103942518353 | మచ్చా కోటేశ్వరి |
| 14 | జూబ్లీహిల్స్ | 103942518359 | మచ్చా ఉమ |
| 15. | జూబ్లీహిల్స్ | 103942518274 | తురక అనూరాధ |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్